Registered No. HSE-49. [Price : Rs.**1-00** Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, THURSDAY, 17th APRIL, 2025.**

## ANDHRA PRADESH ACTS, ORDINANCES AND REGULATIONS Etc.,

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 16 th April, 2025 is being published under Article 348(3) of the Constitution of India for general information:-

### ANDHRA PRADESH ORDINANCE No. 2 OF 2025.

Promulgated by the Governor in the Seventy-sixth year of the Republic of the India.

### AN ORDINANCE TO PROVIDE SUB-CLASSIFICATION OF SCHEDULED CASTES IN THE STATE OF ANDHRA PRADESH TO ENSURE THEIR UNIFIED AND UNIFORM PROGRESS IN THE SOCIETY.

Whereas, the State of Andhra Pradesh recognizes fifty-nine (59) Scheduled Castes listed under the Scheduled Castes category and extends a 15% reservation in public sector employment and Educational Institutions to these communities. In accordance with Article 46 of the Directive Principles of State Policy (Part IV) of the Constitution of India, the State is committed to protect the interests of Scheduled Castes, preventing social injustice and exploitation, and fostering their overall development. Additionally, as enshrined in Article 38(2) of the Directive Principles, the State endeavours to eliminate inequalities in status, facilities, and opportunities, not only among individuals but also among groups residing in different regions and engaged in diverse vocations;

And whereas, the constitutional mandate upholds social justice and equality of opportunity, as reflected in the Preamble and Fundamental Rights, particularly the Right to Equality (Articles 14 to 16), in conjunction with Articles 38, 39, 41, and 46. These provisions emphasize protective discrimination to minimize inequalities and uplift socially and educationally backward communities, including Scheduled Castes. To achieve these constitutional goals and ensure collective progress, the Government of Andhra Pradesh is committed to the equitable distribution of reservation benefits among all Scheduled Castes, thereby ensuring their equal and fair access to opportunities in both education and employment;

And whereas, in this context, the Hon'ble Supreme Court consisting of (7) Judges has pronounced its judgment in W.P.Civil Appeal No.2317 of 2011 combined with other petitions including W.P.(C) No.562 of 2022, Dt. 01.08.2024 regarding Sub Classification within the Scheduled Castes. Out of (7) Judges bench, (6) Judges opined that the validity of sub-classification within Scheduled Castes has been held to be constitutionally permissible. In pursuant to the above Judgement, Government constituted a One-Man Commission with Sri Rajiv Ranjan Mishra, I.A.S.(Retd.) under COI Act to suggest specific recommendations on sub-classification of Scheduled Castes among the various sub-groups of Scheduled Castes in the State of Andhra Pradesh vide GO.Ms.No.86, S.W.(CV) Dept., Dt.15.11.2024 and the One Man Commission submitted report on 10.03.2025. Government have approved the recommendations of OMC to implement the sub-classification among Scheduled Castes for ensuring a fair and equitable distribution of reservation benefits. Subsequently, Government have consulted the National Commission for Scheduled Castes, New Delhi as contemplated under Article 338(9) of Constitution of India;

And whereas, the following are the grouping of fifty nine (59) castes and their proposed percentage of reservation:

| **Name of the Group** | **Proposed Share in 15%** |
|---|---|
| *Group I –(12 castes)* | 1 |
| *Group II- (18 castes)* | 6.5 |
| *Group III(29 castes)* | 7.5 |
| ***Total*** | **15** |

And whereas, the Legislature of the State is not now in session and the Governor of Andhra Pradesh is satisfied that the circumstances exist which render it necessary for him to take immediate action.

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of Article 213 of the Constitution of India, the Governor of Andhra Pradesh hereby promulgate the following ordinance: -

**1.**(1) This Ordinance may be called the Andhra Pradesh Scheduled Castes (Sub-classification) Ordinance, 2025. Short title and commencement.

(2) It shall come into force at once.

**2.**(1) In this Ordinance, unless the context otherwise requires, – Definitions.

(a) 'Educational Institution' shall have the meaning assigned to it in clause (c) of section 2 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983; A.P. Act No.5 of 1983.

(b) 'Government' means the State Government of Andhra Pradesh;

(c)'Prescribed' means prescribed by the rules made under this Ordinance;

(d) 'Public Service' means services in any office or establishment of, -

(i) the Government;

(ii) a local authority, i.e.,

(a) A Gram Panchayat or a Mandal Parishad or a Zilla Parishad established under the Andhra Pradesh Panchayat Raj Act, 1994; A.P. Act No.13 of 1994.

(b) A Municipality constituted under the Andhra Pradesh Municipalities Act, 1965; and A.P. Act No.6 of 1965.

(c) A Municipal Corporation established under the relevant law, for the time being in force, relating to Municipal Corporations;

(iii) A Corporation or undertaking wholly owned or controlled by the Government;

(iv) A body established under any law made by the Legislature of the State whether incorporated or not including a University; and

(v) Any other body established by the State Government or by a Society registered under any law relating to the registration of Societies for the time being in force and receiving funds from the Government either fully or partly, for its maintenance or any Educational Institution, whether registered or not, but receiving aid from the Government;

(e) 'Rule of Reservation' means any rule or provision, for reservation of appointments or posts in public service in the special rules applicable to any particular service or the General Rules of the Andhra Pradesh State and Subordinate Service Rules, 1996 as the case may be or any rule or provision for reservation of seats in the rules or instructions for admission into Educational Institutions, as the case may be, in favour of Scheduled Castes or Scheduled Tribes or Backward Classes or Women;

(f) 'Backlog Vacancies' means the vacancies which were carry forwarded from previous recruitments.

(g) 'Scheduled Castes' shall have the meaning assigned to it in clause (24) of article 366 of the Constitution of India.

Sub-Classification. **3.**(a) In order to secure social justice and equality of opportunity and to ensure fair, just, reasonable,

rational and equitable enjoyment of the benefits of the rule of reservation by all the Scheduled Castes with respect to the State of Andhra Pradesh, the Government of Andhra Pradesh have sub-classified the fifty nine (59) sub castes of Scheduled castes into three groups which are identified based on Population, inter-se backwardness, and social cohesion. The Percentage of reservation for the three groups shall be at the rate prescribed in sub-section (b), sub-section (c) and sub-section (d) of this section.

Provided that the reservation as prescribed under this section to the three groups shall be subject to the availability of eligible candidates.

(b) One percent of appointments or posts or seats so reserved under the rule of reservation for the Scheduled Castes shall be reserved to the persons belonging to the following Scheduled Castes, which shall be referred to as Scheduled Castes Group-I.

**Group – I**

| **Group** | **Caste Sl.No** | ***Name of the Caste*** | ***Percentage of Reservations allotted to Group-I*** |
|---|---|---|---|
| I | 8 | *Bavuri* | 1% |
| I | 12 | *Chachati* | |
| I | 16 | *Chandala* | |
| I | 18 | *Dandasi* | |
| I | 20 | *Dom, Dombara, Paidi, Pano* | |
| I | 22 | *Ghasi, Haddi, Relli-Chachandi* | |
| I | 23 | *Godagali, Godagula* | |
| I | 48 | *Mehtar* | |
| I | 51 | *Paky, Moti, Thoti* | |
| I | 53 | *Pamidi* | |
| I | 55 | *Relli* | |
| I | 58 | *Sapru* | |
| | | ***Total - 12 Castes*** | **1%** |

(c) Six and half percent of appointments or posts or seats so reserved under the rule of reservation for the Scheduled Castes shall be reserved to the persons belonging to the following Scheduled Castes, which shall be referred to as Scheduled Castes Group-II.

**Group-II**

| **Group** | **Caste Sl.No** | ***Name of the Caste*** | ***Percentage of Reservations allotted to Group-II*** |
|---|---|---|---|
| II | 5 | *Arundhatiya* | **6.5%** |
| II | 10 | *Bindla* | |
| II | 14 | *Chamar, Mochi, Muchi, Chamar-Ravidas, Chamar-Rohidas* | |
| II | 15 | *Chambhar* | |
| II | 17 | *Dakkal, Dokkalwar* | |
| II | 19 | *Dhor* | |
| II | 24 | *Godari* | |
| II | 25 | *Gosangi* | |
| II | 28 | *Jaggali* | |
| II | 29 | *Jambuvulu* | |
| II | 30 | *Kolupulavandlu, Pambada, Pambanda, Pambala* | |
| II | 32 | *Madiga* | |
| II | 33 | *MadigaDasu, Mashteen* | |
| II | 43 | *Mang* | |
| II | 44 | *MangGarodi* | |
| II | 47 | *Matangi* | |
| II | 56 | *Samagara* | |
| II | 59 | *Sindhollu, Chindollu* | |
| | | ***Total - 18 Castes*** | **6.5%** |

(d) Seven and half percent of appointments or posts or seats so reserved under the rule of reservation for the Scheduled Castes shall be reserved to the persons belonging to the following Scheduled Castes, which shall be referred to as Scheduled Castes Group-III.

## Group-III

| **Group** | **Caste Sl.No** | ***Name of the Caste*** | ***Percentage of Reservations allotted to Group-III*** |
|---|---|---|---|
| III | 2 | *AdiDravida* | **7.5%** |
| III | 3 | *Anamuk* | |
| III | 4 | *Aray Mala* | |
| III | 6 | *Arwa Mala* | |
| III | 7 | *Bariki* | |
| III | 11 | *Byagara, Byagari* | |
| III | 13 | *Chalavadi* | |
| III | 21 | *Ellamalawar, Yellammalawandlu* | |
| III | 26 | *Holeya* | |
| III | 27 | *HoleyaDasari* | |
| III | 31 | *MadasiKuruva, MadariKuruva* | |
| III | 34 | *Mahar* | |
| III | 35 | *Mala, Mala Ayawaru* | |
| III | 36 | *Mala Dasari* | |
| III | 37 | *Mala Dasu* | |
| III | 38 | *Mala Hannai* | |
| III | 39 | *Malajangam* | |
| III | 40 | *Mala Masti* | |
| III | 41 | *Mala Sale, Netkani* | |
| III | 42 | *Mala Sanyasi* | |
| III | 45 | *Manne* | |
| III | 50 | *Mundala* | |
| III | 57 | *Samban* | |
| III | 60 | *Yatala* | |
| III | 61 | *Valluvan* | |
| III | 1 | *Adi Andhra* | |
| III | 46 | *Mashti* | |
| III | 49 | *MithaAyyalvar* | |
| III | 54 | *Panchama, Pariah* | |
| | | ***Total - 29 Castes*** | **7.5%** |

**(e) Roster Point**

A 200 point roster system shall be adopted for earmarking of roster points to the three groups of Scheduled Castes as mentioned in this section. The 200 point roster system shall operate in two (2) cycles each numbered from 1-100. The following roster points shall be earmarked for Group-I, Group-II and Group-III in the first cycle.

| **Group** | **Recommended Roster points** |
|---|---|
| Group I | 2 |
| Group II | 7, 22, 41, 52, 66, 77 |
| Group III | 16, 27, 47, 62, 72, 87, 91, 97 |

In the second cycle of 100 points, roster system, roster point 97 shall be earmarked to Group-II, thereby ensuring that Group-II and Group-III receive the percentage of reservation as prescribed under sub-section (c) and sub-section (d) of section 3.

The following roster points shall be earmarked for Group-I, Group-II and Group-III in the second cycle.

| **Group** | **Recommended Roster points** |
|---|---|
| Group I | 2 |
| Group II | 7,22,41,52,66,77,97 |
| Group III | 16,27,47,62,72,87,91 |

Backlog Vacancies.

**4.**The Percentage of Reservations prescribed at Section 3 shall be applicable for filling up of Backlog Vacancies pertaining to public appointments.

Ordinance not to apply to Central Government Services or Educational Institutions.

**5.** Nothing contained in this Ordinance shall apply to any appointment or post or service of any department of the Central Government or of any Corporation or Undertaking owned or controlled by the Central Government or to any Educational Institution belonging to or under the control of the Central Government.

**6.** No suit, prosecution or other legal proceedings shall lie against any authority or person for anything done or purported to have been done in good faith in pursuance of the provisions of this Ordinanceor the rules made there under.

Protection of action taken in good faith.

**7.** If any doubt or difficulty arises in giving effect to the provisions of this Ordinance, the Government may, by order, make such provisions or give such directions, not inconsistent with the provisions of this Ordinance, as may appear to it to be necessary or expedient for the removal of the doubt or difficulty.

Power to remove doubts and difficulties.

**8.**(1) The Government may, by notification in the Andhra Pradesh Gazette, make rules to carry out the purposes of this Ordinance.

Power to make rules.

(2) In particular and without prejudice to the generality of the foregoing powers, such rules may provide for all or any of the following matters, namely,-

(a) Fixation or adjustment of roster points in respect of Scheduled Castes for the purposes of public service;

(b) Procedure to be followed in case of non-availability of eligible persons for compliance with section 3; and

(c) Any other matter which has to be or may be prescribed.

(3) Every rule made under this Ordinance shall immediately after it is made, be laid before the State Legislature if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislatureagree in making any modifications in the rule or in the annulment of the rule, the rule shall, with effect from the date of notification of such modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case

may be so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

Removal of doubts.

**9.** For the removal of doubts, it is hereby declared that nothing contained in this Ordinanceshall be construed as inclusion in or exclusion from or further classification of the list of Scheduled Castes with respect to the State of Andhra Pradesh as specified in the constitution (Scheduled Castes) Order, 1950 and its Amendments.

**S. ABDUL NAZEER,**
Governor of Andhra Pradesh.

**GOTTAPU PRATIBHA DEVI,**
Secretary to Government,
Legal and Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE-49. [Price : Rs.**1-00** Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, THURSDAY, 17th APRIL, 2025.**

### ఆంధ్రప్రదేశ్ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి.

2025, ఏప్రిల్, 16వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశపు ఇంగ్లీషు భాషలోని అధికార పాఠమును భారత సంవిధానము యొక్క 348(3) అనుచ్ఛేదము క్రింద అందరి ఎరుక నిమిత్తము ప్రచురించబడుచున్నది.

### 2025లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఆరవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత కులములకు చెందిన వారికి సమాజములో ఏకీకృత మరియు ఏకరీతి అభివృద్ధిని కల్పించడానికి ఉపవర్గీకరణను నిబంధించుటకైన అధ్యాదేశము.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అనుసూచిత కులముల కేటగిరీ క్రింద జాబితా పరచిన యాభై తొమ్మిది (59) అనుసూచిత కులములను గుర్తించి మరియు ఈ సామాజిక వర్గాలకు ప్రభుత్వ రంగ ఉద్యోగాలు మరియు విద్యా సంస్థలలో 15 శాతము రిజర్వేషన్ కల్పించినది. భారత రాజ్యాంగములోని ఆదేశిక సూత్రాల (IVవ భాగము)లోని 46వ అనుచ్ఛేదము ప్రకారము, సామాజిక అన్యాయాన్ని మరియు దోపిడీని నివారిస్తూ మరియు వారి సమగ్ర అభివృద్ధిని పెంపొందిస్తూ, అనుసూచిత కులాల ప్రయోజనాలను రక్షించడానికి రాష్ట్రము నిబద్ధత కలిగి ఉన్నది. దీనికి అదనంగా ఆదేశిక సూత్రాలలోని 38(2)వ అనుచ్ఛేదములో పొందుపరచిన విధంగా హోదా, సదుపాయాలు మరియు అవకాశాలలో వ్యక్తుల మధ్యనే కాకుండా, వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న మరియు విభిన్న వృత్తులలో నిమగ్నమైన సమూహాలలో కూడా అసమానతలను తొలగించే విధముగా రాష్ట్రము ప్రయత్నిస్తున్నందుననూ;

మరియు, పీఠిక మరియు ప్రాథమిక హక్కులు మరీ ముఖ్యంగా సమానత్వపు హక్కు (14 నుండి 16 అనుచ్ఛేదములు)తో 38,39,41 మరియు 46వ అనుచ్ఛేదముల మేళవింపు ప్రతిబింబించే విధంగా సామాజిక న్యాయము మరియు అవకాశాలలో సమానత్వం కల్పించాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నది. అసమానతలు తగ్గించడానికి మరియు అనుసూచిత కులములతో పాటు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయడానికి రక్షణాత్మక వివక్షతను నిబంధనలు ఉద్ఘాటిస్తున్నాయి. ఈ రాజ్యాంగ లక్ష్యాలను చేరుకోవడానికి మరియు సమిష్టి అభివృద్ధిని సాధించడానికి, అన్ని అనుసూచిత కులాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాలను సమానంగా పంపణీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిబద్ధత కలిగి ఉండి తద్వారా విద్య మరియు ఉపాధి రెండింటిలోనూ అవకాశాలను వారికి సమానంగా మరియు సముచితమైన సౌలభ్యతను కల్పించవలసి ఉన్నందుననూ;

మరియు, ఈ సందర్భంలో అనుసూచిత కులాలలో ఉపవర్గీకరణ గురించి 2011లోని డబ్ల్యు.పి.సివిల్ అప్పీల్ నెం.2317ను 01.08.2024వ తేదీగల 2022లోని డబ్ల్యు.పి.(సి).నెం.562తో సహా ఇతర పిటీషన్లను కలిపి (7) గురు న్యాయమూర్తులతో కూడియున్న గౌరవ సర్వోన్నత న్యాయస్థానము తన తీర్పును వెలువరించినది. ధర్మాసనములోని (7) గురు న్యాయమూర్తులకుగాను, (6) గురు న్యాయమూర్తులు అనుసూచిత కులాలలో ఉపవర్గీకరణ చెల్లుబాటు రాజ్యాంగపరంగా అనుమతించదగునని అభిప్రాయపడ్డారు. పై తీర్పును పురస్కరించుకొని, 15.11.2024వ తేదీగల ఎస్‌డబ్ల్యు (సివి) శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.86 మరియు ఏక సభ్య కమీషన్ 10.03.2025న నివేదికను సమర్పించినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత కులాలలో గల వివిధ ఉపవర్గాల మధ్య అనుసూచిత కులముల ఉప వర్గీకరణపై నిర్దిష్టమైన సిఫార్సులు సూచించడానికి సిఓఐ చట్టము క్రింద ఐఏఎస్ (విశ్రాంత) అధికారి శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏక-సభ్య కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రిజర్వేషన్ ప్రయోజనాలు సముచితంగా మరియు సమానంగా పంపిణీ చేయుటకు అనుసూచిత కులాల మధ్య ఉపవర్గీకరణ అమలు చేయడానికి ఓఎమ్‌సీ యొక్క సిఫారసులను ప్రభుత్వము ఆమోదించినది. తదనంతరము, భారత రాజ్యాంగములోని 338(9)వ అనుచ్ఛేదము క్రింద ఉద్దేశించునట్లుగా ప్రభుత్వము కొత్త ఢిల్లీలోని అనుసూచిత కులాల జాతీయ కమీషన్‌ను సంప్రదించినందుననూ;

మరియు, యాభై తొమ్మిది (59) కులాల వర్గములు మరియు వాటికి ప్రతిపాదించిన రిజర్వేషన్ శాతము ఈ క్రింది విధముగా ఉన్నందుననూ:

| గ్రూపు పేరు | 15 శాతములో ప్రతిపాదించిన వాటా |
|---|---|
| గ్రూపు I (12 కులాలు) | 1 |
| గ్రూపు II (18 కులాలు) | 6.5 |
| గ్రూపు III (29 కులాలు) | 7.5 |
| మొత్తము | 15 |

మరియు, రాష్ట్ర శాసనమండలి ఇపుడు సమావేశములో లేనందుననూ మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులేర్పడినవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు అభిప్రాయపడినందుననూ;

భారత సంవిధానములోని 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీచేయుచున్నారు:–

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ అధ్యాదేశమును ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల (ఉపవర్గీకరణ) అధ్యాదేశము, 2025 అని పేర్కొనవచ్చును.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ అధ్యాదేశములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,–

1983లోని 5వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

(ఎ) 'విద్యా సంస్థ' అనగా ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (ప్రవేశాల క్రమబద్ధీకరణ మరియు క్యాపిటేషన్ ఫీజును నిషేధించు) చట్టము, 1983లోని 2వ పరిచ్ఛేదము యొక్క ఖండము (సి)లో దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను;

(బి) 'ప్రభుత్వము' అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(సి) 'విహితపరచబడిన' అనగా ఈ అధ్యాదేశము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(డి) 'ప్రభుత్వ సేవ' అనగా ఏదైనా కార్యాలయము లేదా సంస్థలో సేవలు అని అర్థం అవి,–

(i) ప్రభుత్వ;

(ii) స్థానిక ప్రాధికార సంస్థ, అవేవనగా,–

1994లోని 13వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

(ఎ) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994 క్రింద ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ లేదా జిల్లా పరిషత్;

1965లోని 6వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

(బి) ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 క్రింద ఏర్పాటు చేయబడిన పురపాలిక; మరియు

(సి) పురపాలక కార్పొరేషన్లకు సంబంధించి తత్సమయమున అమలునందున్న సంబంధిత శాసనము క్రింద స్థాపించబడిన పురపాలక కార్పొరేషన్;

(iii) ప్రభుత్వముచే పూర్తిగా యాజమాన్యత్వము కలిగిన లేదా నియంత్రించబడు ఒక కార్పొరేషన్ లేదా సంస్థ;

(iv) నమోదు చేయబడినను లేదా లేకున్ననూ విశ్వవిద్యాలయముతో సహా రాష్ట్ర శాసనమండలిచే చేయబడిన ఏదైనా శాసనము క్రింద ఏర్పాటు చేయబడిన ఒక సంస్థ; మరియు

(v) రాష్ట్ర ప్రభుత్వముచే లేదా ఆ సమయమున అమలునందున్న సంఘముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఏదేని శాసనము క్రింద రిజిస్టరైన సంఘముచే

ఏర్పాటు చేయబడి మరియు వాటి నిర్వహణకు ప్రభుత్వము నుండి పూర్తిగా గాని లేదా పాక్షికంగా గాని నిధులు పొందుతున్న ఏదైనా ఇతర సంస్థ, రిజిస్టరైనను లేదా కాకున్నను అయితే ప్రభుత్వం నుండి వాటి నిర్వహణకు సహాయం పొందుతున్న ఏదేని విద్యా సంస్థ;

(ఇ) 'రిజర్వేషన్‌ల నియమము' అనగా అనుసూచిత కులములు లేదా అనుసూచిత జనజాతులు లేదా వెనుకబడిన తరగతులు లేదా మహిళలకు అనుకూలంగా ఏదైనా ప్రత్యేక సర్వీస్‌కు వర్తించదగు ప్రత్యేక నియమాలలో లేదా సందర్భానుసారముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ నియమాలు, 1996 యొక్క సాధారణ నియమాలలోని ప్రభుత్వ సర్వీస్‌లో నియామకాలు లేదా పోస్ట్‌లకు రిజర్వేషన్‌ల కొరకు ఏదైనా నియమము లేదా నిబంధన లేదా విద్యా సంస్థలలో ప్రవేశము కొరకు నియమాలు లేదా సూచనలలో సీట్ల రిజర్వేషన్ కొరకు ఏదైనా నియమము లేదా నిబంధన అని అర్థము;

(ఎఫ్) 'మిగిలి ఉన్న ఖాళీలు' అనగా పూర్వపు రిక్రూట్‌మెంట్ల నుండి ముందుకు తీసుకువచ్చిన ఖాళీలు అని అర్థము;

(జి) 'అనుసూచిత కులములు' అనగా భారత రాజ్యాంగంలోని 366వ అనుచ్ఛేదము యొక్క (24)వ ఖండములో దానికి ఇవ్వబడిన అదే అర్థమును కలిగి ఉండవలెను.

3. (ఎ) సామాజిక న్యాయము మరియు అవకాశాలలో సమానత్వమును కల్పించుటకు గాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి అనుసూచిత కులములన్నింటికి రిజర్వేషన్ నియమాల ప్రయోజనాలను న్యాయంగా, సహేతుకంగా, హేతుబద్ధంగా మరియు సమానంగా అనుభవించుటకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జనాభా, అంతర్ వెనుకబాటుతనం మరియు సామాజిక సంబంధాలపై ఆధారపడి గుర్తించిన అనుసూచిత కులాల యొక్క యాభై తొమ్మిది (59) ఉపకులాలను మూడు గ్రూపులుగా ఉపవర్గీకరణ చేసినది. మూడు గ్రూపు కులములను మరియు వాటి శాతము వివరాలను క్రింది పట్టికలలో పొందుపరచడమైనది. మూడు గ్రూపులకు రిజర్వేషన్ శాతము, ఈ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (బి), ఉప-పరిచ్ఛేదము (సి) మరియు ఉప-పరిచ్ఛేదము (డి)లో విహితపరచబడిన రేటు ప్రకారము ఉండవలెను. ఉపవర్గీకరణ.

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద ఈ మూడు గ్రూపులకు విహితపరచబడిన రిజర్వేషన్, అర్హులైన అభ్యర్థుల లభ్యతకు లోబడి ఉండవలెను.

(బి) అనుసూచిత కులముల కొరకు చేసిన రిజర్వేషన్ నియమాల క్రింద అట్లు ప్రత్యేకించిన ఒక శాతం నియామకాలు లేదా పోస్ట్‌లు లేదా సీట్లను అనుసూచిత కులాలు గ్రూపు-I గా పేర్కొనబడిన క్రింది అనుసూచిత కులాలకు చెందిన వ్యక్తులకు ప్రత్యేకించవలెను,

గ్రూపు– I

| గ్రూపు | కులము క్రమ సంఖ్య | కులము పేరు | గ్రూపు– I కి కేటాయించిన రిజర్వేషన్ల శాతము |
|---|---|---|---|
| I | 8 | బావురి | 1 శాతము |
| I | 12 | చచాటి | |
| I | 16 | చండాల | |
| I | 18 | దన్‌డాసి | |
| I | 20 | డొమ్, డొంబర, పైడి, పానో | |
| I | 22 | ఘసి, హడ్డి, రెల్లిచచండీ | |
| I | 23 | గొడగలి, గొడగుల | |
| I | 48 | మెహతర్ | |
| I | 51 | పాకి, మోతి, తోటి | |
| I | 53 | పామిడి | |
| I | 55 | రెల్లి | |
| I | 58 | సప్రు | |
| | | మొత్తం : 12 కులాలు | 1 శాతము |

(సి) అనుసూచిత కులాల కొరకు చేసిన రిజర్వేషన్ నియమాల క్రింద అట్లు ప్రత్యేకించిన ఆరున్నర శాతం నియామకాలు లేదా పోస్టులు లేదా సీట్లను అనుసూచిత కులాల గ్రూపు–II గా పేర్కొనబడిన క్రింది అనుసూచిత కులాలకు చెందిన వ్యక్తులకు ప్రత్యేకించవలెను,

గ్రూపు–II

| గ్రూపు | కులము | కులము పేరు క్రమ సంఖ్య | గ్రూపు–II కి కేటాయించిన రిజర్వేషన్ల శాతము |
|---|---|---|---|
| II | 5 | అరుంధతీయ | 6.5 శాతము |
| II | 10 | బైండ్ల | |
| II | 14 | చమర్, మోచి, ముచి, చమర్–రవిదాస్, చమర్–రోహిదాస్ | |
| II | 15 | చంబర్ | |
| II | 17 | దక్కల్, డొక్కల్వార్ | |
| II | 19 | ధోర్ | |
| II | 24 | గోదారి | |
| II | 25 | గోసంగి | |
| II | 28 | జగ్గలి | |
| II | 29 | జాంబువులు | |
| II | 30 | కొలుపులవాండ్లు, పంబాద, పంబండ, పంబాలా | |
| II | 32 | మాదిగ | |
| II | 33 | మాదిగదాసు, మష్తీన్ | |
| II | 43 | మాంగ్ | |
| II | 44 | మాంగ్‌గరోడి | |
| II | 47 | మాతంగి | |
| II | 56 | సమగర | |
| II | 59 | సింధోల్లు, చిందోల్లు | |
| | | మొత్తం : 18 కులాలు | 6.5 శాతము |

(డి) అనుసూచిత కులాల రిజర్వేషన్ నియమాల క్రింద అట్లు ప్రత్యేకించబడిన ఏడున్నర శాతం నియామకాలు లేదా పోస్టులు లేదా సీట్లను అనుసూచిత కులాల గ్రూపు-IIIగా పేర్కొనబడిన క్రింది అనుసూచిత కులాలకు చెందిన వ్యక్తులకు ప్రత్యేకించవలెను,

గ్రూపు-III

| గ్రూపు | కులము క్రమ సంఖ్య | కులము పేరు | గ్రూపు-IIIకి కేటాయించిన రిజర్వేషన్ల శాతము |
|---|---|---|---|
| III | 2 | ఆది ద్రావిడ | 7.5 శాతము |
| III | 3 | అనముక్ | |
| III | 4 | అరేమాల | |
| III | 6 | అర్వమాల | |
| III | 7 | బరికి | |
| III | 11 | బ్యాగర, బ్యాగరి | |
| III | 13 | చలవాడి | |
| III | 21 | ఎల్లమలవార్, ఎల్లమ్మలవాండ్లు | |
| III | 26 | హోళియ | |
| III | 27 | హోళియ దాసరి | |
| III | 31 | మాదాసి కురువ, మాదారి కురువ | |
| III | 34 | మహర్ | |
| III | 35 | మాల, మాల అయవారు | |
| III | 36 | మాల దాసరి | |
| III | 37 | మాల దాసు | |
| III | 38 | మాల హన్నయ్ | |
| III | 39 | మాల జంగం | |
| III | 40 | మాల మస్తి | |
| III | 41 | మాలసాలె, నేతకాని | |
| III | 42 | మాల సన్యాసి | |
| III | 45, | మన్నె | |
| III | 50 | ముండాల | |
| III | 57 | సంబన్ | |
| III | 60 | యాటల | |
| III | 61 | వల్లువన్ | |
| III | 1 | ఆది ఆంధ్ర | |
| III | 46 | మష్టి | |
| III | 49 | మిత అయ్యల్వార్ | |
| III | 54 | పంచమ, పరియ | |
| | | మొత్తం : 29 కులాలు | 7.5 శాతము |

(ఇ) **రోస్టర్ పాయింట్**

ఈ పరిచ్ఛేదములో పేర్కొన్న విధంగా, అనుసూచిత కులములలోని మూడు గ్రూపులకు రోస్టర్ పాయింట్లను కేటాయించుట కొరకు, 200 రోస్టర్ పాయింట్ల విధానాన్ని అవలంభించవలెను. 200 రోస్టర్ పాయింట్ల విధానమును ఒక్కొక్కటి 1 నుండి 100 సంఖ్యతో రెండు (2) సైకిల్స్‌లో అమలుచేయవలెను. మొదటి సైకిల్‌లో గ్రూపు-I, గ్రూపు-II మరియు గ్రూపు-III కి, రోస్టర్ పాయింట్లను ఈ క్రింది విధంగా కేటాయించవలెను.

| గ్రూపు | సిఫారసు చేసిన రోస్టర్ పాయింట్లు |
|---|---|
| గ్రూపు – I | 2 |
| గ్రూపు – II | 7, 22, 41, 52, 66, 77 |
| గ్రూపు – III | 16, 27, 47, 62, 72, 87, 91, 97 |

రెండో సైకిల్‌లోని 100 రోస్టర్ పాయింట్ల విధానములో, 97వ రోస్టర్ పాయింట్‌ను, గ్రూపు–IIకు కేటాయించవలెను, తద్వారా 3వ పరిచ్ఛేదములోని ఉప–పరిచ్ఛేదము (సి) మరియు ఉప–పరిచ్ఛేదము (డి) క్రింద విహితపరచబడిన విధంగా, గ్రూపు–II మరియు గ్రూపు–IIIలోని వారు ఆ శాతాన్ని పొందుతారు.

రెండో సైకిల్‌లో గ్రూపు–I, గ్రూపు–II మరియు గ్రూపు–III కి, రోస్టర్ పాయింట్లను ఈ క్రింది విధంగా కేటాయించవలెను.

| గ్రూపు | సిఫారసు చేసిన రోస్టర్ పాయింట్లు |
|---|---|
| గ్రూపు – I | 2 |
| గ్రూపు – II | 7, 22, 41, 52, 66, 77, 97 |
| గ్రూపు – III | 16, 27, 47, 62, 72, 87, 91 |

మిగిలి ఉన్న ఖాళీలు.

4. 3వ పరిచ్ఛేదములో విహితపరచబడిన రిజర్వేషన్ల శాతము, ప్రభుత్వ నియామకాలకు సంబంధించి మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటలో వర్తింపజేయబడవలెను.

కేంద్ర ప్రభుత్వ సర్వీసులు లేదా విద్యా సంస్థలకు అధ్యాదేశము వర్తించకుండుట.

5. ఈ అధ్యాదేశములో ఉన్నదేదియు కేంద్ర ప్రభుత్వము యొక్క ఏదేని శాఖలోని ఏదేని నియామకము లేదా పోస్ట్ లేదా సర్వీస్‌కు లేదా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యత్వములోని లేదా నియంత్రణలోని ఏదేని కార్పొరేషన్ లేదా సంస్థకు లేదా కేంద్ర ప్రభుత్వమునకు చెందిన లేదా దాని నియంత్రణ క్రింద ఉన్న ఏదేని విద్యా సంస్థకు వర్తించదు.

సద్భావంతో తీసుకొనిన చర్యకు రక్షణ.

6. ఎవరేని ప్రాధికారి లేదా వ్యక్తి ఈ అధ్యాదేశము యొక్క నిబంధనలు లేదా దాని క్రింద చేసిన నియమాలను అనుసరించి సద్భావముతో చేసిన లేదా చేసినట్లు అర్థమునిచ్చు ఏదైనా చర్యపై ఎటువంటి దావా, దోష విచారణ లేదా ఇతర న్యాయపరమైన చర్యలను ప్రారంభించరాదు.

సందేహాలను మరియు ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

7. ఈ అధ్యాదేశము యొక్క నిబంధనలను అమలు చేయుటలో ఏదైనా సందేహము లేదా ఇబ్బంది ఎదురైనచో, ఆ సందేహము లేదా ఇబ్బందిని తొలగించుట అవసరమని లేదా ఉపయోగకరమని స్ఫురించినప్పుడు ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా ఈ అధ్యాదేశపు నిబంధనలకు విరుద్ధంగా లేనట్టి నిబంధలను చేయవచ్చును లేదా అట్టి ఆదేశములను ఇవ్వవచ్చును.

నియమములు చేయటకు అధికారము.

8. (1) ప్రభుత్వము, ఈ అధ్యాదేశపు ప్రయోజనములను నెరవేర్చుటకు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన పేర్కొన్న అధికారాల సాధారణతకు భంగము కలుగకుండా, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేదా ఏవేని విషయాలను నిబంధించవచ్చును, అవేవనగా:

(ఎ) పబ్లిక్ సర్వీస్‌ల నిమిత్తము అనుసూచిత కులాలకు సంబంధించి రోస్టర్ పాయింట్‌లను నిర్ణయించుటకు లేదా సర్దుబాటు చేయుటకు;

(బి) 3వ పరిచ్ఛేదము పాటింపు నిమిత్తం అర్హులైన వ్యక్తులు లభ్యముగా లేని సందర్భములో పాటించవలసిన ప్రక్రియ; మరియు

(సి) విహితపరచవలసిన లేదా విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

(3) ఈ అధ్యాదేశము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను అది సమావేశములో లేనిచో తదనంతర సమావేశములోను దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములోగాని లేదా రెండు అనుక్రమ సమావేశములలోగాని చేరియుండవచ్చును, మరియు అట్లు దానిని ఉంచిన సమావేశములోగాని తదనంతర సమావేశములోగాని లేదా పైన పేర్కొనిన అనుక్రమ సమావేశములు ముగియుటకు పూర్వము శాసనమండలి ఆ నియమములో ఏవేని మార్పులు చేయుటకు లేదా నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో ఆ మార్పు లేదా రద్దు అధిసూచింపబడిన రూపములో మాత్రమే అమలు కలిగియుండును లేదా సందర్భానుసారముగా రద్దు అగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

9. సందేహములను తొలగించుటకు ఈ అధ్యాదేశములో ఏమి ఉన్నప్పటికీ, రాజ్యాంగము (అనుసూచిత కులములు) ఉత్తరువు, 1950 మరియు దాని సవరణలలో నిర్దిష్టపరచిన విధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించి అనుసూచిత కులముల జాబితాలోకి చేర్చడం లేదా జాబితా నుండి తొలగించడం లేదా ఇంకనూ వర్గీకరణగా అన్వయించుకోరాదని ఇందుమూలముగా ప్రకటించడమయింది. సందేహముల తొలగింపు.

**ఎస్. అబ్దుల్ నజీర్,**
ఆంధ్రప్రదేశ్ గవర్నరు.

**గొట్టాపు ప్రతిభా దేవి,**
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ, శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.